విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 11 మే 2025 పేజీలు : 5 వెల : 2.00

# యుద్ధం ముగ్గిసింది

## భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణ



కాల్పుల విరమణను భారత్ అధికారికంగా ప్రకటించింది. పాకిస్థాన్ డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ ఇవాళ మధ్యాహ్నం 3.35 గంటలకు భారత డీజీఎంవోకి ఫోన్ చేసిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.సాయంత్రం 5 గంటల నుంచి భూమిపై, గగనతలంలో, సముద్రంలో అన్ని రకాల కాల్పులు, సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపివేయాలని వారితో ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి ఇవాళ రెండు వైపులా సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మళ్లీ చర్చలు జరుపుతుందని ప్రకటించారు.భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రకటన చేసిన విషయం తెలిసిందే. యుద్ధ సమయంలో ఇరు దేశాలు విజ్ఞత పాటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ మంతనాల తర్వాత తక్షణ, సంపూర్ణ విరమణకు ఇరు దేశాలు ఒప్పుకున్నాయని చెప్పారు. ట్రంప్ ఈ ట్వీట్ చేసిన కొన్ని సేపటికే భారత్ కూడా కాల్పుల విరమణ చేస్తున్నట్లు ప్రకటన చేసింది.పహల్గాంలో గత నెల 22న ఉగ్రవాదులు టూరిస్టులను మతం పేరు అడిగి మరీ కాల్చిచంపడంతో పాకిస్థాన్ భూభాగంపై భారత్ దాడులు జరిపింది. దీంతో పాకిస్థాన్ కూడా భారత భూభాగాలపై దాడులు యత్నించింది. భారత్ దీటుగా సమాధానం చెప్పింది.పాకిస్థాన్ ప్రకటన:పాకిస్థాన్, ఇండియా కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ కూడా ట్వీట్ చేశారు. తమ దేశం ఎల్లప్పుడూ శాంతి, భద్రతలనే కోరుకుంటుందని చెప్పుకొచ్చారు. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై రాజీపడకుండానే శాంతి, భద్రతలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.ఉగ్ర చర్యలకు పాల్పడితే యుద్ధ చర్యకు పాల్పడ్డట్టే పాకిస్థాన్‌కు భారత్ వార్నింగ్ ఇచ్చింది. భవిష్యత్తులో ఏదైనా ఉగ్రవాద చర్యలకు పాల్పడితే భారత్‌పై యుద్ధ చర్యకు పాల్పడ్డట్టుగానే పరిగణించాలని కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం.. ఇకపై దేశంపై జరిగే ఉగ్రదాడులను యుద్ధంగానే పరిగణిస్తారు. అందుకు తగ్గట్టుగానే భారత్ ప్రతిస్పందన ఉంటుంది.

# తెలుగు ప్రజలకు చల్లని కబురు

## సాధారణం కన్నా ముందే వర్షాలు




ఈ సారి జూన్ మొదటి వారంలో కేరళను తాకనున్న రుతుపవనాలు. ఈ సారి మూడు రోజుల ముందే దేశంలోకి ప్రవేశించనున్నాయి. కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే సమయం గత 150 సంవత్సరాలుగా మారుతూనే ఉంది. అత్యంత వేగంగా 1918లో మే 11న, అత్యంత ఆలస్యంగా 1972 జూన్? 18న ప్రవేశించాయని ఐఎండీ తెలిపింది. 2009లో మే 23న కేరళలోకి ప్రవేశించాయి. ఇప్పుడు ఈ ఏడాది ఐఎండీ ఊహించిన విధంగా నైరుతి రుతుపవనాలు తాకితే, 2009 తర్వాత అతి త్వరగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు అవుతుంది.అయితే రుతుపవనాల కేరళను తాకిన తేదీకి, దేశవ్యాప్త వర్షపాత శాతానికి ఎలాంటి సంబంధం లేదని ఐఎండీ అధికారి వెల్లడించారు. ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ కొద్ది రోజుల క్రితమే తెలిపింది. మొత్తం వర్షాకాలంలో ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం లేదని తెలిపింది. సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు.

# జాతీయ రక్షణ నిధి కి విరాళంగా

## అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



భారత సాయుధ బలగాలకు సహకారంగా తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధి కి విరాళంగా అందజేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మనదేశ ధీర సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు, మన సరిహద్దులను, ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అందిస్తున్న అసమాన సేవలకు చిన్న సహకారంగా, ఒక భారతీయుడిగా తాను ఒక నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ పవిత్ర లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని, తన సహచరులు, పార్టీ నాయకులతో పాటు ప్రతి ఒక్క భారతీయుడిని దీని కోసం ఆహ్వానిస్తున్నానని ఆయన తెలిపారు. మన సాయుధ దళాలకు అండగా నిలుద్దామని, విజయం మన సొంతమని, జై హింద్ అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.


# భారత్ శాంతియుతంగా బాధ్యతగా ఉంటుంది

## విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు




భారత్, పాక్ ఉద్రిక్తతల వేల ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అగ్రరాజ్యం అమెరికా రంగంలోకి దిగింది. సంయవనం పాటించాలని ఇరుదేశాలకు సూచించింది అమెరికా. ఈమేరకు అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియో భారత్, పాక్ విదేశాంగ మంత్రులతో వేరువేరుగా ఫోన్లో సంభాషించారు. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియోతో ఫోన్ సంభాషణను ఉద్దేశించి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు జైశంకర్. అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియోతో ఫోన్లో మాట్లాడానని.. ఇండియా ఎప్పుడూ బాధ్యతగానే వ్యవహరిస్తుందని అన్నారు జైశంకర్. భవిష్యత్ వివాదాలను నివారించడంలో అమెరికా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఈమేరకు అమెరికా విదేశాంగ సెక్రెటరీ మార్కో రూబియో స్పష్టం చేసినట్లు తెలిపారు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్. ఆయన గతంలో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో మాట్లాడి, సంయమనం, దౌత్యపరమైన ఒప్పందాలకు పిలుపునిచ్చారని అన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA



## పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**–ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుంచి పరీక్ష,...**
**–ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండాలి, విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలి...**
**–పాలిసెట్ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్...**

**వేములవాడ , మే 10 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

ఈ నెల 13 వ తేదీన పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పాలిసెట్ నిర్వహణ పై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులకు జిల్లాలో ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు టీజీ పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,ఆదేశించారు. లిఏడు కేంద్రాలు. 2136 మంది విద్యార్థులు. జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో సీ సీ కెమెరా తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసులను కలెక్టర్ ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సెస్, వైద్య అధికారులకు సూచించారు.సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, సెస్, ఆర్.టి.సి, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మల్యాల. మే 10 (మన వార్త ప్రతినిధి)**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్యాల గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మి, అల్లూరి శారద, పోతరాజు లక్ష్మి కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు రామ్మోహన్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, మాజీ ఉప సర్పంచ్ పోతరాజ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు పోచంపల్లి రాయమల్లు, అల్లూరి శివ, అరుణ్ కుమార్, రాకేష్ తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు..




**–లారీల సరఫరా ఆలస్యం వలన ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత...**
**–ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**–చందుర్తి, కోనరావుపేట మండలాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ...**

**వేములవాడ , మే 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రం, మూడపల్లి, మర్రిగడ్డ, మల్యాల, కోనరావుపేట మండలం బావుసాయిపేట, గోవిందరావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. లారీ కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా సకాలంలో చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.లిరైతులు ఆందోళన చెందవద్దులికొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బిజెపి నాయకులు



**–నార్సింగి...**
**మే 10(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారునికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును బీజేపీ మండల అధ్యక్షుడు శీర్ణ చంద్ర శేఖర్ శనివారం అందజేశారు. నార్సింగి పట్టనానికి చెందిన తమ్మారెడ్డి ప్రశాంత్ రెడ్డి కుమారుడు నిఖిల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందాడు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారం తో చెక్కు మంజూరు చేయించడంతో శీర్ణ చంద్ర శేఖర్, బీజేపీ నాయకుల తో పాటు లబ్ధిదారుని కుటుంబానికి ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ రఘునందన్ రావు గతం లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కూడా ప్రజలకు సేవ చేయడం లో ముందంజలో ఉన్నారని,ఇప్పుడు ఎంపీ అయ్యాక కూడా బాధితులకు బాసటగా నిలిస్తున్నారని అన్నారు.బీజేపీ పార్టీ నాయకులు సదా ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని అన్నారు. అనంతరం తమ్మారెడ్డి ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులుకు చెక్కును మంజూరు చేయించడానికి కృషి చేసిన ఎంపీ రఘునందన్ రావు, మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, మైలారం లక్ష్మణ్, దాయం నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యానిది పథకం బీసీ విద్యార్థుల కోటాను 300 నుండి కనీసం 1000 కి పెంచాలని విజ్ఞప్తి



**–పొలాస నరేందర్ అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం...**
**వేములవాడ , మే 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యానిది పథకం ద్వార ప్రతి ఏటా 300 మంది బీసీ విద్యార్థులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఎంపిక చేయడం జరుగునని,ఎంపికైన ఒక్కొక్క బీసీ విద్యార్థికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని,ఇట్టి డబ్బును విద్యార్థులు తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదని,బీసీ సంక్షేమ శాఖ విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలనచేసి అర్హతలున్న విద్యార్థులను ఎంపిక చేస్తారని నరేందర్ అన్నారు.అర్హత సాధించిన విద్యార్థులకు ప్రయాణ ఖర్చుల కొరకు రూ.50 వేలు కూడా ప్రభుత్వం అదనంగా చెల్లిస్తుందని,పూలే విద్యానిది పథకంలో రోజు రోజుకు దరఖాస్తులు ఎక్కువ కావడం,కేవలం 300 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయడంతో, రాష్ట్రంలోని వివిధ బీసీ సంఘాల విజ్ఞప్తి మేరకు కోటాను పెంచుతామని పలు సందర్భాల్లో ఇటు బీసీ సంక్షేమ శాఖ అధికారులు,అటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఏ మాత్రం కోటాను పెంచకుండా యధావిధిగా 300 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయడం చాల అన్యాయమని నరేందర్ అన్నారు.ఇట్టి పథకం కింద లబ్ధి జరుగుతుందని విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకొని నిరాశకు లోనయ్యారని, విద్యా నిది కోటా పెరుగుతుందన్న ప్రచారం జరగడంతో,చాలా మంది విద్యార్థులు మేరిట్లో ముందుంటామన్న నమ్మకంతో కొంత మంది విదేశాల్లో పీజీ కోర్సుల్లో చేరారని,కోటా పెంచకపోవడంతో మెరిట్లో ఉన్నవారికి అవకాశాలు రాకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరాశ,నిస్పృహకు లోనౌతున్నందున,ఆందోళన చెందుతున్నందున మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యానిది పథకం కోటాను 300 నుండి కనీసం 1000 వరకు బీసీ విద్యార్థులకు అవకాశం కలిగేలాగా కోటాను పెంచాలని బీసీ సంక్షేమ శాఖ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు.

## భక్తి భావం చాటుకున్న పెద్దపెల్లి జిల్లాకు చెందిన, జానకిరామ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు..



**వేములవాడ , మే 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ రాజన్న గోశాలకు రైతులు గడ్డి వితరణ చేస్తున్నారు. శనివారం రాజన్న ఆలయానికి సంబంధించిన తిప్పాపురంలోని గోషాలకు పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కునుకుల రాముని పల్లె మారుతి నగర్ కు చెందిన జానకి రామ్ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ వారు 45 ట్రాక్టర్ల వరిగడ్డిని భక్తి భావంతో గోశాల ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ కు అందజేశారు.

## భారత జవాన్లకు మద్దతుగా పెద్ద తండాలో అఖిలపక్షం ఆధ్వర్యంలోభారీ ర్యాలీ



**–నార్సింగి...**
**మే 10(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

జమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకార చర్యగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ పై చేస్తున్న దాడులను సమర్థిస్తూ పెద్ద తాండా అఖిల పక్ష నాయకులు ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జావాన్ ఎమ్. మురళీ నాయక్ కు జోహార్లు పలుకుతూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మురళీ నాయక్ బలిదన్నాన్ని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని, మురళీ నాయక్ ఆత్మ బలిదానం పై యావత్ సమాజం గర్వ పడుతుందని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద దుశ్చర్యలను మానుకోవాలని, భారత్ పై కవ్వింపు చర్యలకు పాల్పడినందుకే, భారత్ సైన్యం పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. పాకిస్తాన్ గతాన్ని మరిచి దుశ్చర్యలకు పాల్పడిందని, ఈ సారి ప్రపంచ పటం నుంచి పాకిస్తాన్ చెరిగిపోవడం ఖాయమని అన్నాను. తామందరమూ భారత ప్రభుత్వం చేపడుతున్న సైనిక చర్యలకు, సైన్యానికి పూర్తి మద్దతు తెలుపు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాషా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ భిక్యా నాయక్, మాజీ సర్పంచ్ చత్రియా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, బీజేపీ గ్రామ ఉపాధ్యక్షుడు నితిన్, బీజేపీ నాయకుడు వసురాం నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## "బ్రౌన్ బియర్ బేకర్స్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, మే 10 (వాన వార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ లోగల నల్లగండ్ల మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "బ్రౌన్ బియర్ బేకర్స్" ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాణ్యతతో కూడిన బేకరీ ఐటమ్స్ ను వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు,ఈ కార్యక్రమంలో కొండ విజయ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, బేకరీ యాజమానులు విజయ్ రెడ్డి మరియు విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, సతీష్, మల్లేష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలను వెంటనే విరమించుకోవాలి...



**–ఐపీఎల్ క్రికెట్ పోటీలే రద్దు చేశారు..అందాల పోటీలు అవసరమా...**
**–మహిళా సంక్షేమానికి 250 కోట్లు ఖర్చు చేయాలి....**
**–శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పూస శ్రీనివాస్ డిమాండ్.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజు ఉదయం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ క్రికెట్ టీం ఇండియాలో ఆడొద్దని కేంద్రంతో పెట్టుకోని క్రికెట్ పిచ్ ను త్రవ్వి ఆడనీయకుండా చేసిన చరిత్ర శివసేన పార్టీదని , మూడంచెల భద్రత పెట్టి విశ్వ సుందరీల పోటీలు పెట్టి ఎవరికి మేలు జరుగుతుందని , ఎవరి మెప్పుకోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నారని పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విశ్వసుందరి పోటీలను వెంటనే విరమించుకోవాలని శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ యువత మెచ్చే ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లని రద్దు చేసిన ఐసీసీ బోర్డు కమిటీ సభ్యులు. అలాంటప్పుడు 250 కోట్లు వృధా ఖర్చు చేసే మహిళల అందాల పోటీలను వెంటనే ప్రభుత్వం విరమించుకొని రాష్ట్రవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు చేస్తున్నారు. భారతదేశానికి శత్రు దేశమైన పాకిస్తాన్ కి యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో అందాల పోటీలు నిర్వహించడం ఏంటని పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ప్రజలు కూడా వ్యతి రేకిస్తున్నారు. ఈ అందాల పోటీల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. 250 కోట్లను మహిళా సంక్షేమానికి ఖర్చు చేయాలని రేవంత్ సర్కార్ ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ నాయకులు నమిలే శేఖర్ , బోయిన శివ , రతన్ లాల్ , తునికి మధు , హిరేకర్ హరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో భూమి అభివృద్ధి పనులు



**–నిజాంపేట...**
**మే 10(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులలో భూమి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం రోజున నగరం, రాంపూర్, నస్కల్, గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న పని ప్రదేశాల్లో డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు ఉదయం పూట పనులు చేసుకుని ఎండ తీవ్రత కాకముందు పనులు ముగించుకొని వెళ్లాలని రాష్ట్రంలో అధిక ఎండ ఉష్ణోగ్రతలు తీవ్రతరం కావడంతో ఆరోగ్యాలు కాపాడుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన విధంగా పని వద్ద నీరు నీడ వడదెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు అలసత్వం పాటిస్తున్నారని అన్నారు. పనిచేసే కూలీలకు పనిచేసిన 15 రోజుల్లో కూలి వేతనాలు అందివ్వాలని తెలిపారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతో పాటు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు గోపి దుర్గారాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట మండల బిజెపి అధ్యక్షుడిగా చంద్రశేఖర్



**నిజాంపేట**
**మే 10(మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల బిజెపి అధ్యక్షులు గా చిమ్మనమైన చంద్రశేఖర్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. చంద్రశేఖర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మరొక్కసారి అధ్యక్షులు గా నియమించిన మన మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జనరల్ సెక్రటరి శ్రీనివాస్,ఇందుకు సహకరించిన నాయకులకు అందరికి కృతజ్ఞతలు చెప్పారు. అలాగే రానున్న రోజుల్లో నిజాంపేట మండలం లో పార్టీ నాయకులందరిని సమన్వయం చేస్తూ పార్టీ బలోపే దానికి కృషి చేస్తానని, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిపిస్తామని అన్నారు

## ఆర్మీకి అండగా ప్రభుత్వ విప్ కుమారుడు బీర్ల శివమణి



**–కిడ్డి బ్యాంకు నుండి లక్ష రూపాయలను భారత ఆర్మీకి అందజేస్తున్న బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆర్మీ రక్షణ నిధికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య కుమారుడు బీర్ల శివమణి తన కిడ్డి బ్యాంక్ నుంచి లక్ష రూపాయలను విరాళంగా అందజేయనున్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో చరవాణిలో మాట్లాడుతూ సోమ వారం రోజు కలెక్టర్ కార్యాలయంలో ఆర్మీ సైనికుల కోసం లక్ష రూపాయలను అందిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆర్మీ రక్షణ నిధికి నెల జీతం తో పాటు బీర్ల ఫౌండేషన్ నుండి రక్షణ శాఖ కు అందిచనున్న విప్ బీర్ల అయిలయ్య.

## అమ్మానాన్న అనాథ శరణాలయంలో నంగునూరి సత్యనారాయణ జన్మదిన వేడుకలు




**–అభాగ్యుల సమక్షంలో అట్టహాసంగా జన్మదిన వేడుకలు**

**గజ్వేల్ మే 10 (మన వార్త ప్రతినిధి** జీ ముసిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉపాధ్యకుడు నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్యవైశ్యులు శనివారం నల్గొండ జిల్లాలోని అమ్మనాన్న అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రముఖ వ్యాపారవేత్త సమాజ సేవకుడు నంగునూరి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అమ్మానాన్న అనాథ శరణాలయంలో అభాగ్యుల సమక్షంలో అట్టహాసంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందని,ముందుగా హెూమం నిర్వహించి,శివుడికి రుద్రాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి అనాథలకు దుస్తులు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు అనంతరం నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నా జన్మదినం సందర్భంగా అమ్మానాన్న అనాథ శరణాలయంలో అభాగ్యులకు నా వంతు సహాయంగా సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి




**గజ్వేల్ మే 10 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆశ్రమ నిర్వాహకులు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆలయం దర్శించుకుని రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం,అభినందనీయం అని త్రివిధ దళాలకు మన బలం కల్పించాలని, భారత దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు

## చెరువులో చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

**నార్సింగిమే 10 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా నార్సింగి శివారులోని కాముని చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదషత్తు చెరువులో మునిగి యువకుడు మృతి చెందాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణ నికి చెందిన నరేశ్ 30 సం యువకుడు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. 2 రోజుల క్రితం గ్రామ శివారులోని కాముని చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. శనివారం మధ్యాహ్నం మృతదేహం తేలాడంతో బయటకు తీశారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట మార్చురికి తరలించి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎసై అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

# బర్ధన్ లేక తడిసిన ధాన్యం



**–తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి రైతుల ఆవేదన**

**హసన్ పర్తి మే10(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సూదన్ పల్లి గ్రామం లో ఐ [illegible] వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలనిరైతులు డిమాండ్ చేసారు.రైతులు మాట్లాడుతూ ఇక్కడ రైతులు చాలా రోజుల నుండి ధాన్యాన్ని ఎండబోసి కుప్పలుగా ఉంచారని అన్నారు.వడ్లు నింపడానికి సంచులు కొరత వల్ల ఎక్కడ ధాన్యం అక్కడే కుప్పలుగా ఉందని ఆవేదనవ్యక్తం చేశారు.దీంతో శనివారం భారీగా కురిసిన గాలివానకు కుప్పలుగా ఉన్న ధాన్యం మొత్తం తడిచాయని, కుప్పలుగా వున్నా ధాన్యం కుంటాలుగా మారాయి అని రైతులు తెలిపారు.ఈ సందర్భంగా ఇక్కడి రైతులు చాలా రోజుల నుండి సంచుల కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించిన అధికారులు వెంటనే సంచుల కొరత లేకుండా చూసి ఇక్కడ ధాన్యాన్ని లోడ్ చేసి త్వరగా ఐకెపి సెంటర్ నుండి ధాన్యం వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# బీసీల విద్యా స్థాయిని పెంచాలి




**–బీసీ జాక చైర్మన్ తిరుణహరి శేషు..**

**హనుమకొండ మే10(మనవార్త ప్రతినిధి):**బలహీనవర్గాల విద్యా స్థాయిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి ఒక నివేదికను అందజేశామని బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ తండు నాగయ్య తెలియజేసినారు. శుక్రవారం హైదరాబాద్ ఎడ్యుకేషన్ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఎడ్యుకేషనల్ స్టేటస్ ఆఫ్ బీసీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై జరిగిన వర్క్ షాప్ లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పాల్గొన్న డాక్టర్ శేషు డాక్టర్ నాగయ్య తెలంగాణ రాష్ట్రంలో బీసీల విద్యాస్థాయి, విద్యా విషయాలలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా స్థాయిని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య, ప్రొఫెషనల్, సాంకేతిక విద్యలలో బీసీల విద్యా స్థాయిని పెంచడానికి చెప్పటాల్సిన చర్యలపై కమిషన్ కి నివేదిక అందజేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాన్ని ఆంక్షలు లేకుండా అమలు చేయాలని పూలే విదేశీ విద్యా జ్యోతి లాంటి పథకం ద్వారా లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రాథమిక విద్యలో డ్రాప్ ఔట్ ని తగ్గించాలని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను క్రోడీకరించి బలహీన వర్గాల విద్యా స్థాయిని పెంచటానికి కమిషన్ పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుందని తెలియజేసినారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




**–మే 20న దేశవ్యాప్త సమ్మె**
**–సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

**హసన్ పర్తి మే10(మనవార్త ప్రతినిధి):**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎస్విఆర్ ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ నాయకులు గబ్బెట సతీష్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని,100 సంవత్సరాల చరిత్ర ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటీ స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారని అన్నారు.12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నరని, సామాజిక భద్రత నుండి తప్పుకొని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందనీ, స్కీం వర్కర్స్ లో కార్మికులుగా గుర్తించాలనీ,నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పనికి ఆహార పథకాన్ని 200 రోజుల పని దినాలు రూ.600 ఇవ్వాలని అన్నారు. మే20న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కన్వీనర్ పుల్లా అశోక్, నాయకులు జనగాని శ్రీనివాస్, ఉడుత శ్రీవాణి,మాలోతు లలిత,మండల శ్యామ్,తుమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

# పి.వి. రావు గారి 73 వ జయంతి వేడుకలను



**గంభీరావుపేట మే 10 మన వార్త ప్రతినిధి**
జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పివీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూషెడ్యూల్డు కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ను స్థాపించి మహెూద్యమాన్ని నిర్మించి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీం కోర్టులో కేసు వేసి కొట్టి వేయించిన దీరుడు పి వి రావు తనకు గుండె శస్త్ర చికిత్స జరిగిన కొద్దిరోజులకే వైద్యులు విశ్రాంతి అవసరం అని చెప్పినప్పటికి అప్పటి యూపీఏ ప్రభుత్వం పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టే ఆలోచనలో ఉందని తెలిసి ఢిల్లీకి వెళ్లి డిల్లీ లోనే జాతి కోసం ప్రాణాలు విడిచిన త్యాగమూర్తితన జీవిత పర్యంతం బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గాన్ని వీడక భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిన పి వి రావు ఆశాయ సాధనలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సామాజికవేత్త అరెటి బాల్ రాజు జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజ్వీర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మండల అధ్యక్షులు లక్కంబాబు ముఖ్య నాయకులు దోసల మధు దోసల శంకర్ నాందేడ్ అనిల్ కుమార్ తుమ్మల మల్లయ్య నాందేడ్ మనోజ్ కుమార్ కడారి రాజు తదితరులు పాల్గొన్నారు

### మహిళను హత్య చేసి బంగారం మరియు వెండి వస్తువులు దొంగలించిన కేసులో నిందితురాలుని

# 24 గంటల్లోపు పట్టుకుని అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు



**గజ్వేల్ మే 10, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మహిళను హత్య చేసి బంగారం మరియు వెండి వస్తువులు దొంగలించిన కేసులో నిందితురాలుని 24 గంటల్లోపు పట్టుకుని అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు.లిక్రైమ్ నెం. 190/2025, 333, 307, 103(1) గజ్వేల్ యొక్క .నిందితురాలి వివరాలు: రజియా ఏ హసీనా, భర్త మహ్మద్ ఇస్మాయిల్, వయస్సు 46 సంవత్సరాలు, సంగపూర్ రోడ్, గజ్వేల్ పట్టణం.మునుపటి కేసు: 91/2024 ఖ/ం 370, 370(బా) మరియు చట్టం 3,4.కసు వివరాలు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి తెలియపరుస్తూ తేది 08-05-2025న రాత్రి 2100 గంటలకు పిర్యదిదారుడు శ్రీ గడియారం నాగరాజు, ముత్యాలు, వయస్సు 40 సంవత్సరాలు, రహిమత్ నగర్, గజ్వేల్, తన తల్లి గడియారం బాలమణి (62)ను ఆమె నివాసంలో హత్య చేసి బంగారు చెవిపోగులు మరియు వెండి కాళ్ళ కడియాలు దొంగిలించారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.కేసు పరిశోధనలో భాగంగా నూతన టెక్నాలజీ మరియు సీసీ కెమెరాలు ఉపయోగించి కేసు పరిశోదన ప్రారంభించారు. నేరస్థలాన్ని పరిశీలించారు మరియు మృతదేహం దగ్గర రెండు విరిగిన గాజులు లభించాయి. %జజుం% ఫుటేజ్ మరియు ప్రత్యక్ష పరోక్ష సాక్షాదారాల ప్రకారం పై నిందితురాలుని ఈ రోజు తేది 10-05-2025 నాడు అదుపులోకి తీసుకొని విదారించగా మృతురాలు బాలామణి నేరస్తురాలికి గత సంవత్సరం క్రితం సంగాపూర్ లోని కళ్ళు కాంపౌండ్ లో పరిచయం ఏర్పడింది. తరువాత నిందితురాలికి డబ్బులు అవసరం అయినప్పుడల్లా మృతురాలి వద్ద నుండి డబ్బులు తీసుకునేది. గత నెల రోజుల క్రితం ఆమెకు ఆమె చిన్న కోడలు సరిత ఏ వాణి తో గొడవ జరగగా ఆమె కొడుకు గడియారం నాగరాజు మరియు కోడలు తన ఇద్దరు పిల్లలతో సహ ఇల్లు ఖాళీ చేసి దగ్గర్లో రూమ్ కిరాయికి తీసుకొని ఉంటున్నారని, మృతురాలు ద్వారా తెలుసుకొని, రెండు మూడు సార్లు మృతురాలు ఇంటి దగ్గరికి కల్లు తీసుకొని వెళ్లి అక్కడే ఇద్దరం త్రాగేవారు. ఆ క్రమంలో మృతురాలు యొక్క ఒంటిపై బంగారు చెవి కమ్మలు, వెండి కాళ్ళ కడియాలు మరియు డబ్బులు ఉండడం నిందితురాలు గమనించింది. ఆ తరువాత దురుద్దేశంతో మృతురాలు ఒక్కతే ఇంటిలో ఉంటున్నదని తెలుసుకొని, ఆమెను చంపి ఆమె వద్ద ఉన్న బంగారం మరియు డబ్బులు దొంగలిందాలనే దురుద్దేశంతో, తేదీ 08-05-2025న మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు నిందితురాలు, మృతురాలు వద్దకు వెళ్లి ఆమెను మాయమాటల్లో పెట్టి ఆమె మెడలో ఉన్న పసుపు దారంతో గట్టిగా ఆమె వెనకనుండి గుంజి చంపేసి, ఆమె బంగారు చెవిపోగులు మరియు వెండి కాళ్ళ వెండి కడియాలు దొంగిలించిందని పై నేరం ఒప్పుకుంది.పై నిందితురాలి వద్ద నుండి బంగారు చెవిపోగులు, వెండి కాళ్ళ కడియాలు స్వాధీనం చేసుకుని నిందితురాలను అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందని గజ్వేల్ ఏసిపి తెలిపారు. హత్యా జరిగిన 24 గంటల్లో కేసులు చేదించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, తొగుట సిఐ లతీఫ్, ఏఎస్ఐలు ఒమెర్, యాదగిరి, సిబ్బంది వెంకన్న, వెంకటేష్, రవి, నరేందర్, స్వామి, దివ్యలను, ఏసిపి గజ్వేల్ గారు అభినందించి, కమిషనర్ అఫ్ పోలీస్ సిద్దిపేట్ మేడం గారి చేతుల మీదుగా రివార్డు అందజేస్తామని తెలిపారు.

## ఘనంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టామహోత్సవం



**గజ్వేల్ మే 10 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్ పూర్ మండలం అలిరాజ్ పేట గ్రామంలో శ్రీ పోచావమాంబ, శ్రీతలాదేవి, నాభిషిలా, శ్రీ రేణుకాదేవి నూతన విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని నాభిషిలకు ఆడపడుచులందరు అభిషేకం చేశారు. అలాగే అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ దేవతల అనుగ్రహముతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, నూతన దేవుతా విగ్రహ ప్రతిష్టా వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉంటాయని, మూడు రోజులుగా పోచమ్మ తల్లి, శ్రీతలదేవి, నాభిషిలా, శ్రీ రేణుకాదేవి వేడుకలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిగ్ బాస్ సెవెన్ విజేత పల్లవి ప్రశాంత్, గ్రామపెద్దలు కొందండం ధర్మ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ లక్ష్మీ – చంద్రశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి రమ్య – రవి గ్రామ బిఆరెస్ ప్రెసిడెంట్ బాపురెడ్డి, కొందండం శ్రీనివాస్ రెడ్డి, ఏళ్ళు రామ్ రెడ్డి, రాం చెంద్రరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఏనుగుల సత్తి రెడ్డి, ఎస్ బాపు రెడ్డి, రాచమల్ల కిష్టయ్య, ప్రముఖ సినీ హీరో అనిల్ మొగిలి గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు


## అంతర్జాతీయ పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు సన్మానం




**మల్యాల. మే 10(మన వార్త ప్రతినిధి)**

ఈనెల 15 నుండి 21 వరకు శ్రీలంకలో జరగబోయే 2వ సౌత్ ఏషియన్ సెస్టోబాల్ ఛాంపియన్షిప్ పాల్గొనే భారత జట్టులో ప్రాతినిథ్యం వహిస్తున్న ఆరుగురు తెలంగాణ క్రీడాకారులను శనివారం స్థానిక శ్రీ ప్రతిభ హైస్కూల్లో క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్యాల ఎస్ఐ నరేష్, సౌత్ జోన్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు పాల్గొని క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చని అలాగే క్రీడల ద్వారా వివిధ దేశాల సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవచ్చని అలాగే క్రీడలు వారి లక్ష్యాలను అధిగమించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. భారత్ పురుషుల జట్టులో తెలంగాణ నుండి ఎడపెల్లి అనిల్, వేదవ్యాస్, డి. అక్షయ్ కుమార్ ఉండగా మహిళల జట్టులో రాచల్, హరిణి, హరిణి మూర్తి ఉన్నారు. అలాగే తెలంగాణ నుండి టెక్నికల్ అఫీషియల్ గా కే సత్యనారాయణ కూడా శ్రీలంకకు వెళ్ళనున్నారు.తెలంగాణ సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అమీర్, పాశం ఓదెలు యాదవ్, వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ నరేష్, చెక్కపల్లి సర్పంచ్ జయపాల్ రెడ్డి, నవీన్, భీమేష్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చకొట్టే విధంగా పోస్టులు చేసిన వ్యక్తిపై కేసు నమోదు




**-అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాదినం...**

**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్...**

**ఇల్లంతకుంట మే 10 (మన వార్తా ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి,తండ్రి మల్లయ్య,అనే అతను గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మరియు శాంతి భద్రతల సమస్య సృష్టించే విధంగా చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని శనివారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు బోర్ర స్వామి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.స్వామి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్ ను సీజ్ చెయ్యడం జరిగింది అని తెలిపారు.సోషల్ మీడియా గ్రూపులలో ఎవరైనా ఇలా ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## మంగపేట మండలంలో రోడ్లపై ఇసుకలారీల నిలుపుదలను అరికట్టండి



**-ఈ విషయంలో స్థానిక మంగపేట తాహాసిల్దార్,ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకోవాలి...**

**-ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి విజ్ఞప్తి...**

**మంగపేట మే 10 మనవార్త**

మంగపేట మండలంలో ఇసుక లారీల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని,అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై లారీలను నిలపడం వల్ల మండల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడక్కడ రోడ్లకు రెండు వైపులా లారీలను నిలుపుదల చేయడంతో ఇతర ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారని,రాత్రిపూట లారీలు తాకడంతో చాలా గేదేలు చనిపోతున్నాయని, ఇసుక లారీల వల్ల మండలంలో రోడ్ల పరిస్థితి చూస్తే చాలా భయాందోళనకరంగా ఉందని ఆయన తెలిపారు.ఈ వ్యవహారంలో అధికారులు కూడా అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సౌకర్యార్థం తగు చర్యలు తీసుకోవల్సిన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని, ఈ విషయంలో స్థానిక మంగపేట మండల తాహసిల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.ఈ విషయాన్ని త్వరలో ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకుటుంబవివాహానికి ఆమనగల్ మాజీ మార్కెట్ చైర్మన్ నలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి.మే 10 మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండలం పాతకోటతండాగ్రామపంచాయతీ లో కట్రావత్ క్రిష్ణ పెద్దా కుమారుడు కట్రావత్ సికిందర్ పెండ్లీ కి నలాపురం శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఆమన్ గల్ 5000 ఆర్థిక సహాయం తండా మాజీ సర్పంచ్ అలివేలు జీర్యా నాయక్ ,బి ఎస్ ఆర్ గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్ , యూత్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్ , ధర్మ నాయక్, దుర్గేష్, రమేష్ చేతుల ద్వారా అందజేశారు.

## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**కడ్తాల్. మే 10 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు పార్టీలకతీతంగా ఘన నివాళులుభారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ నిర్వహించి సైనికులకు తాము ఉన్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై వీరుచుకో పడ్డారు దేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. పాకిస్తాన్లో టెర్రరిస్ట్ లు చనిపోతే పాకిస్తాన్ ప్రభుత్వం వాళ్ల సైన్యం ఉగ్రవాదులకు లాంచనప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల కంటే టెర్రరిస్టులకే ఎక్కువ ప్రధాన్యత ఇస్తుందని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ క్షమాపణ చెప్పి వెనకడుగు వేయకపోతే భారత్ చేతిలో కుక్కచావు చావడం ఖాయం అని అన్నారు. పాకిస్తాన్ ని మట్టి లో కల్పించడానికి భారతదేశ సైనికులు అవసరం లేదని కేవలం భారతదేశంలో ఉన్న మహిళలే చాలని అన్నారు భారత మహిళలు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే పేరే ఉండదని తెలిపారు. భారతదేశం ఎవరి జోలికి వెళ్ళదని తన జోలికి ఎవ్వరు వచ్చిన వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవుల మరణం వృధా కానివ్వమనీ దానికి ప్రతి కారం కచ్చితంగా భారత సైన్యం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ రాందాస్ నాయక్ పాండు నాయక్ మన్యా నాయక్ రెడ్డి నాయక్ రవీందర్ రెడ్డి రామచంద్రయ్య భగీరథ జైపాల్ నాయక్ కళ్యాణ్ నాయక్ రమేష్ నాయక్ సరియా నాయక్ శీను నాయక్ శివరాం శ్రీకాంత్ శ్రీను అంజి సోమ్లా కుమార్ సక్రు శ్రీకాంత్ నాయక్ రాజు బిచ్చ మధు సురేష్ సతీష్ శ్యామ్ శంకర్ రవి నాయక్ మహేష్ వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు చేసుకున్న వాళ్లకు ఇంటర్వ్యూలు



**కల్వకుర్తి.మే.10.మన వార్త ప్రతినిధి**

**-కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్...**

కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో ఈరోజు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం 12.05.2025 వ తేదీ నుంచి బ్యాంకుల వారీగా ఇంటర్వ్యూ లు ఉ ంటాయని మహమ్మద్ షేక్ తెలిపారు.లబ్ధిదారులకు ఇట్టిఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కార్యాలయంనుండి రాజీవ్ యువ వికాస్ కు అప్లై చేసుకున్న లబ్ధిదారులకు ఫోన్.ద్వారాసమాచారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# స్వర్ణగీరీశునికి ఘనంగా వసంతోత్సవ సేవ



**-చూడతరమా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం...**

**-మాడవీధులలో వెంకటేశ్వర స్వామికి తీరు వీధి ఉత్సవ సేవ...**

**-జల నారాయణయుడికి నక్షత్ర హారతి సమర్పణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో కొలువుదీరి ఉన్న జల నారాయణయుడికి ఆలయ అర్చకులు నక్షత్ర హారతిని సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఉన్న మన పత్రిక స్వేచ్ఛను హరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**-ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మారుపాక అనిల్ కుమార్..**

**ఇల్లంతకుంట మే 10 (మన వార్త ప్రతినిధి):** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు ఎలాంటి అనుమతులు లేకుండా సోదాలు నిర్వహించడం సరైనది కాదని,వారి ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురిచేయాలని చూసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజేజి ఐజేయూ ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు మారుపాక అనిల్ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి అడిగి హక్కు ఉ ంటుందని,కానీ ఇలా దౌర్జన్యంగా ఇంటిపై కి వచ్చి అక్రమంగా సోధాలు చేయడం సరైనది కాదన్నారు.తప్పుడు కథనాలు ప్రచురిస్తే పత్రిక పై,యాజమాన్యంపై, విలేకరిపై కోర్టును ఆశ్రయించి పరువునష్ట వాజ్యం వేయవచ్చని,కానీ ఇలా చేయడం సరైనది కాదన్నారు.ఇలాంటి చర్యలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం చూడాలని కోరారు.

## మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం..



**-ప్రజా ప్రభుత్వం ...**

**-సన్న బియ్యంతో పేదల కుటుంబాల్లో ఆనందం...**

**-15 వార్డ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పాతకాల రమేష్...**

**జమ్మికుంట, మే 10( మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీనీ నిలబె ట్టుకుంటూ వస్తుందని ముఖ్యంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పాతకాల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూసినా బీ ఆర్ ఎస్ ప్రభుత్వ అధికారులు స్పందించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారులకి రేషన్ కార్డులు అందిస్తూ వారికి సన్న బియ్యాన్ని అందిస్తూ వారి ముఖాల్లో ఆనందం నిపిందని తెలిపారు. అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు.15వ వార్డు ప్రజలు గతంలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇప్పించడం జరిగిందని, ఇంకెవరైనా అర్హులు ఉ ంటే దరఖాస్తు చేసుకోవాలని రమేష్ కోరారు. రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబం సన్నబియ్యాన్ని రేషన్ షాప్ ల ద్వారా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల అభివృద్దే తన ద్యేయమని వార్డు ప్రజల ఆశీర్వాదం తనపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## వడ దెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి




**-హెల్త్ ఎడ్యుకేటర్ ఏ మోహన్ రెడ్డి...**

**జమ్మికుంట, మే 10( మన వార్త ప్రతినిధి):** వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రత పెరగటం వల్ల కార్మికులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందని, కార్మికులు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలం నాగ%శీ%పేట గ్రామపంచాయితీ పరిధిలోని గంగారాం చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎండ వేడికి విచ్చే వడగాలులతో కలిగే వడ దెబ్బ పై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కార్మికులు రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఎండ వేడిమికి డి హై డ్రె షన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు.పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రోజుకు రెండు పూటలా స్నానం చేయాలని సూచించారు.మద్యం,మాంసం ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,ఏ ఎన్ ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత, ఉ పాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భారతమాత సింధూరాన్ని సగర్వంగా నిలిపిన సైనిక దళాలకు అభివందనం




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే10, మనవార్త.**
పాకిస్థాన్ ఉగ్ర మూకలు చేసిన నీచపు దాడికి దీటుగా స్పందించి పాకిస్థాన్ ఉగ్ర మూకల పీచమనిచిన భారత రక్షణ దళాలకు సంఘీభావంగా ఘట్కేసర్ మున్సిపాలిటీలోని అఖిల పక్షం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశేష భారతావని మొత్తం తమ ధన,ప్రాణాలకు రక్షణ కవచంగా నిలిచిన సేనలకు సంఘీభావంగా ఉంటుంది. భారతావని శాంతి కాముకత్వాన్ని అలుసుగా తీసుకున్న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద మూకల సమూల ప్రక్షాళన కొరకు 9 ఉగ్రవాద స్థావరాలను భూ స్థాపితం చేసి భారత ప్రజల జోలికొస్తే కన్ను కన్ను పన్నుకు పన్ను అన్న విధంగా గొప్ప సైనిక ప్రతిభను చాటడం ప్రతి భారతీయుడు ఉప్పొంగేలా చేసింది. మరోక వైపు తాము పెంచిన విష నాగుల వంతు ఉగ్రవాదులు స్థావరాలు నెల మట్టం అయిన దుగ్దతో భారతదేశ సైనిక స్థావరాలు సాధారణ ప్రజల పైకి మిస్సైల్స్,డ్రోన్ల ద్వారా దాడి చేసిన పాకిస్తాన్ దేశ పన్నాగాలను అంతే స్థాయిలో తమ శత్రు దుర్భేద్యమైన రక్షణ వ్యవస్థ ద్వారా అడ్డుకొని భారత భూభాగంలో ఇంచు కూడా నష్టం వాటిల్లకుండా గొప్పగా పనిచేసిన సైనిక దళాలు ఈ దేశ ప్రజలు ఎల్లప్పుడూ రుణ పడి ఉంటారు. ఇంతటి గొప్ప యుద్ధంలో ఆర్మీ మరియు వాయు సేనల తరపున ఇద్దరు మహిళా అధికారిణులు నేతృత్వం వహించడం ద్వారా భారత మహిళల శక్తి స్వరూపినుల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత భారత ప్రధాని మోదీ కే దక్కుతుంది. భారతదేశ సైనిక శక్తి ముందు ధైర్య సాహసాల ముందు మోకరిల్లిన పిల్లి కూన లాంటి పాకిస్థాన్ కు ఇప్పటి నుండి ఏ ఉగ్ర దాడి జరిగినా అది పాకిస్తాన్ ప్రకటించిన యుద్ధంగా భావించాల్సి ఉంటుంది అనే హెచ్చరిక ఇక పాకిస్తానీ ఉగ్ర వాదులకు నూకలు చెల్లినట్టే అన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట మే 10 (మన వార్త ప్రతినిధి):** యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సూచించారు.ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేట గ్రామంలో శనివారం రోజున కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎండాకాలంలో రాత్రి సమయంలో ఎక్కువ దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటుందని దానిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలన్నారు.గ్రామాలకు కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.అత్యవసర పరిస్థితులు ఏర్పడితే 100కు ఫోన్ చేయాలని సూచించారు.పోలీసులు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు.మహిళలు మరియు చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీసులు ప్రజాసేవలో ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ లో అమరులైన జవాన్లకు ఘన నివాళులు




**ఇల్లంతకుంట మే 10 (మన వార్త ప్రతినిధి):** ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన జవాన్లకు ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో శనివారం రోజున యువ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ తో ఘనంగా నివాళులర్పించారు.గ్రామ పంచాయతీ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి అమరుడైన మురళి నాయక్ కు,వీర సైనికులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతు దేశం కోసం ప్రాణాలొడ్డి పోరాడుతున్న సైనికుల సేవలు త్యాగాలు గొప్పవన్నారు.సైనికుల పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోత్తూరు గ్రామ పలు పార్టీల నాయకులు యువకులు తదితరులు